








కనీసం కలెక్టర్ అయిన ఇలాంటి అక్రమాలకు అడ్డుగా నిలుస్తారని భావిస్తే అది కూడా ఇక్కడ పొరపాటు లాంటిదే. ఎందుకంటే జిల్లాలో పాలనాధి-కారి పనితీరులో నెలకొన్న డొ ల్లుతనమే అక్రమార్కులు పెట్రేగి  పోవడానికి కారణమనే ఆరోపణలు తీవ్రంగానే ఉన్నాయి.

# చీకటి దొంగలు

## "గుడిగుట్ట"ను తవ్వేస్తున్నారు

- బరితెగిస్తున్న ఇసుక మాఫియా
- అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు
- కిలోమీటర్ల కొద్ది రహదారులు
- అక్రమార్కులకు అధికారులు అండదండలు
- మైనింగ్ శాఖకు మామూళ్ల మత్తు
- రెవెన్యూ శాఖకు ముడుపుల మూటలు
- అక్రమాలకు అధికార పార్టీ అండదండలు
- కలెక్టర్ గారు ఇది న్యాయమేనా..?
- మీఇలాకాలో మరీ ఇంత ఘోరమా..
- పాలనాధికారిగా మీ బాధ్యత విస్మరిస్తున్నారా..?
- గ్రావెల్ తవ్వకాలకు మీరేమైనా అనుమతులు ఇచ్చారా..

**డి డి 9 వార్త వెంకటాపురం**

చారిత్రాత్మక గుట్టల ఆనవాళ్లు చెదిరిపోతున్నాయి. ఇసుక మాఫియా స్వార్థం అవినీతి అధికారుల కాసుల కక్కుర్తి వ్యవహారాల కారణంగా ఏజెన్సీలో గుట్టలు కనుమరుగవుతున్నాయి. ఇసుక రీచ్ ల కోసం  భారీ ఎత్తున కిలోమీటర్ల కొద్దీ నిర్మించే రహదారుల కోసం ఇసుక దొంగలు గుట్టలనుతావేస్తున్నారు. వీరు సాగిస్తున్న చీకటి దందాకు అవినీతి అధికారులు సైతం చేదోడు వాదోడుగా నిలుస్తుండడంతో ఇక్కడ మాఫియా సమాంతర సాగిపోతుంది ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలో  రామచంద్రాపురం సమీపంలోని గుడిగుట్టను ఇసుక మాఫియా కొల్లగొట్టేస్తోంది. ఇసుక క్వారీలకు రహదారులు నిర్మించే క్రమంలో మాఫియా గుడిగుట్టను ఖతం చేసే పనిలో పడింది. గుడిగుట్టకు ఒక సుదీర్ఘమైన చరిత్ర ఉన్నప్పటికీ దాన్ని మాఫియా తవ్వుకుంటూ పోతున్న ఇక్కడ రాజకీయ నాయకులు స్థానిక ప్రజలు మాత్రం చోద్యం చూడడం బాధాకరం. ఇసుక రీచ్ ల కోసం రహదారులు నిర్మించే క్రమంలో వందలాది టిప్పర్ల గ్రావెల్  ఇసుక బినామీలు అక్రమంగా తవ్వేస్తున్న ప్రశ్నించేవారు లేకుండా పోయారు. గుడి గు ట్టని లక్ష్యంగా చేసుకొని సాగుతున్న గ్రావెల్ దందాపై అటు మైనింగ్ కానీ ఇటు రెవెన్యూ శాఖ గాని తమకేమీ పట్టనట్లు గాని వ్యవహరిస్తున్నారు అనుమతులు లేకుండా అడ్డగోలుగా గుడి గుట్ట నుండి వందలాది టిప్పర్ల గ్రామం ఇసుక మాఫి యా అక్రమంగా తరలించకపోతున్నప్పటికీ అధికారులు మౌనంగా ఉండడం అనేక అనుమానాలకు భావిస్తుంది భారీగా ముడుపులు స్వీకరించిన రెవెన్యూ మైనింగ్ అధికారులు ఈ అవినీతి తంతును చూసి చూడనట్లుగానే వదిలేస్తున్నారు. విమర్శలు ఆరోపణలు వచ్చిన సందర్భాల్లో తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తారే తప్ప తక్షణ చర్యల్లో భాగంగా గ్రావెల్ తవ్వకాలు మాత్రం అడ్డుకోలేరు. ఇసుక మాఫియా ఇచ్చి ముడుపులు రుచి మరిగిన అవినీతిపరులైన అధికారులు నైతిక విలువలను సైతం తాకట్టు పెట్టేసుకున్నారు.

### అధికార పార్టీ నేతల సహకారం

గుడిగుట్టను కొల్లగొడుతున్న ఇసుక మాఫియాకు అధికార పార్టీకి చెందిన అత్యంత అవినీతిపరుడైన ఒక జిల్లా స్థాయి నాయకుడు మద్దతుగా ఉండడంతో మాఫియా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది. అధికార పార్టీలో కీలకంగా ఉండే ఈ నాయకుడు కేవలం ఇసుక అక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తూ లక్షలాది రూపాయలను వెనకేసుకుంటున్నాడు. పార్టీ ప్రతిష్టను తాకట్టుపెట్టి పార్టీలోని ప్రముఖ ప్రజా ప్రతినిధి అండను అడ్డంగా పెట్టుకుని అధికారులు బెదిరిస్తూ మాఫియాకు అండగా ఉండే ఈ కీలక నేతపై అనేక విమర్శలు ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోని పరిస్థితుల్లో లేరు. దీంతో ఈ అవినీతి నేత  కేవలం ఇసుక మాఫియాను దత్తత తీసుకున్నట్లుగా వ్యవహరిస్తూ వారు చేసే ఆగడాలకు సహకరిస్తూ పోతున్నారు. అధికార పార్టీలోని కీలక నేత తమకు అండగా ఉండడంతో ఇసుక మాఫియా భరితె గించేస్తుంది. దీంతో ఏజెన్సీలోని ఇసుక సొసైటీలను తమ కనుకూలంగా మార్చుకొని అడ్డగోలు దందాలకు పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పోతుంది.

### మంత్రి కొడుకు హెచ్చరించినా

ఇసుక అక్రమాల వ్యవహారంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందంటూ సాక్షాత్తు ఓ మంత్రి కొడుకు ఆరోపణలు చేసినప్పటికీ అవినీతిపరులైన అధికారులు  మారడం లేదు. మంత్రి కొడుకు విమర్శలను కనీసం పట్టించుకోని అవినీతి అధికారులు అత్యంత అవినీతిపరుడైన అధికార పార్టీ నేత చెప్పినట్లుగానే వింటున్నారని విమర్శలు ఉన్నాయి. ఓవైపు ఇసుక మాఫియా ఆగడాలపై ప్రభుత్వానికి వస్తున్న చెడ్డ పేరును దృష్టిలో ఉంచుకొని మంత్రి తనయుడు అధికారులకు హితబోధ చేస్తే  మరోవైపు అదే అధికార పార్టీకి చెందిన అత్యంత అవినీతిపరుడైన కీలక నేత ఇసుక మాఫియాకు అండగా ఉంటూ సవాల్ విసురుతున్నాడు. జిల్లాలో అధికార యంత్రాంగం తన మాటే వింటుందని విషయాన్ని కీలక నేత స్పష్టం చేస్తున్నారు దీంతో మాఫియా బెల్లం చుట్టూ ఈగలు ముసిరి నట్లుగా  ఆ కీలకనేత చుట్టూ తిరుగుతున్నారు. దీంతో పాపం మంత్రి తనయుడు ని ఇసుక మాఫియా లెక్క చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ క్రమంలోనే గుడి గుట్ట కేంద్రంగా  సాగుతున్న అక్రమ గ్రావెల్ దందా వెనక అధికార పార్టీ కీలక నేత అండదండలు ఉన్నాయని ఆరోపణ నేపథ్యంలో  ఆ పార్టీలోని ద్వందనీతి బహిర్గతమవుతుంది. మంత్రి కొడుకు గతంలో ఇచ్చిన స్టేట్మెంట్ కి కట్టుబడి ఉన్నట్లయితే ములుగు జిల్లాలో సాగుతున్న అక్రమ ఇసుక గ్రావెల్ దండాల కారణంగా అధికార పార్టీకి వస్తున్న చెడ్డ పేరును నియంత్రించే దిశగా చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూద్దాం



